19వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 02 సెప్టెంబర్ 2025 పేజీలు : 8

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## -కలెక్టర్ బి. సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 1 :** ప్రజా వాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరెట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 31 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ బి. ఎస్.లత, జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సుధన్, శ్రీని వాస్, జివాకర్ రెడ్డి, అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో

# సీసీ కెమెరాల పాత్ర కీలకం

### - ఎస్పీ అశోక్ కుమార్

### ప్రజలు తమ వ్యక్తిగత భద్రత కోసం సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , సెప్టెంబర్ 01 :** నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో, శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాలను చాలా వరకు కట్టడి చేయవచ్చని జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈరోజు మెట్ పల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన 70 సీసీ కెమెరాలను ఎస్పి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు అమూల్యమైన సాధనాలు అని ప్రతి వీధి, ప్రతి వాణిజ్య కేంద్రం, ప్రతి ముఖ్య కూడలి సీసీ కెమెరాల కనిపిస్తే, నేరాలు అరికట్టే అవకాశం పోలీసులకు లభిస్తుందని అన్నారు. ఇప్పటికే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన

-2లో

# శాసనసభ ప్రజాభిప్రాయానికి వేదిక

**-బీజేపీ, బిఆర్ఎస్‌లు బిసి రిజర్వేషన్ల పై రెండు నాల్కల ధోరణి వీడాలి**

**-అసెంబ్లీ ఆమోదించిన బిల్లుకు రాజముద్ర వేయడం గవర్నర్ బాధ్యత**

**-మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 1:** శాసనసభ ప్రజాభిప్రా యానికి వేదిక అని,బీజేపీ, బిఆర్ఎస్ లు బిసి రిజర్వేషన్ల పై రెండు నాల్కల ధోరణి వీడాలని, రాష్ట్ర శాసనసభ, శాసనమం డలి ఆమోదించిన బిల్లుకు రాజముద్ర వేయడం గవర్నర్ బాధ్యత అని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. సోమ వారం జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీల జనాభాను పరిగణలోకి తీసుకుం టూ స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించారని, దానికి అనుగుణంగా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభ, శాసనమండలిలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించ డానికి బిల్లును ఆమోదించి గవర్నర్ ఆమోదానికి పంపిస్తే గవర్నర్ రాజముద్ర వేయకుండా భారత రాష్ట్రపతికి నివేదిం చారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రిజర్వేషన్ 50 శాతానికి మించకుండా పంచాయతీ రాజ్, మున్సిపల్ చట్టాల్లో మార్పులు చేసిందని, అప్పుడు బిల్లును ఆమోదించిన గవర్నర్, ఇప్పుడు రిజర్వే షన్ 50 శాతానికి మించేలా ప్రభుత్వం బిల్లును ఆమోదించి గవర్నర్ కు పంపిం చారన్నారు. గత జులైలో బిసి రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినేన్స్ జారీ చేస్తే గవర్నర్ చట్టబద్ధత కల్పించక పోవడంతో ప్రభుత్వం ప్రత్యేకంగా శాసన సభ, శాసనమండలి సమావేశాలు నిర్వ హించి ఏకగ్రీవంగా బిల్లును ఆమోదించి గవర్నర్ కు పంపానుందన్నారు. బీజేపీ, బిఆర్ఎస్ లు బిసి రిజర్వేషన్ల పై రెండు నాల్కల ధోరణి వీడి బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు తోడ్పడాలన్నారు.

**కాళేశ్వరం పై సిబిఐ విచారణ హర్షనీయం...**

**మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి....**

కాళేశ్వరం పై రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ విచారణ జరిపించడం హర్షనీయమని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం జగిత్యాలలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాళేశ్వరంపై సిబిఐ విచారణ జరిపించడం కాంగ్రెస్ ప్రభుత్వ పారదర్శతకు నిదర్శనమని, కాంగ్రెస్ ప్రభుత్వం కక్షగట్టి సిట్ ను నియమించి విచారణ చేపట్టే అవకాశం ఉన్న కేంద్ర ప్రభుత్వ పరిధిలోని సిబిఐకి కాళేశ్వరం విచారణ అప్పగించి వాస్తవాలను ప్రజల కు తెలిసేలా వ్యవహారిస్తుందన్నారు. దోషి ఎవరైననేది కాదు.. వాస్తవాలు ప్రజలు గ్రహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం పై విచారణను సిబిఐకి అప్పగించడాన్ని జగిత్యాల కాంగ్రెస్ తరఫున

-2లో

# హుజురాబాద్ కాషాయ దళపతిగా “వకుళాభరణం”?

**-బిజెపిలో చేరిన బీసీ నేత కృష్ణమోహన్ రావు**

**-వచ్చే ఎన్నికల్లో హుజురాబాద్ నుండి పోటీ?**



**కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి :** హుజురాబాద్

హుజురాబాద్ నియోజక వర్గం బిజెపి ఇన్చార్జిగా డాక్టర్ వకుళాభ రణం కృష్ణమోహన్రావును నియమించను న్నట్లు తెలుస్తోంది. బీసీ నేతగా, బీసీ కమిషన్ సభ్యుడిగా, బీసీ కమిషన్ మాజీ చైర్మన్గా, బీసీ సంఘం నేతగా వకుళాభ రణం కృష్ణమోహన్రావు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. సోమవారం హైదరాబాదులోని బిజెపి కార్యాల యంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్, ఆర్ కృష్ణయ్య ల సమక్షంలో ఆయన బిజెపిలో చేరారు.

**బిసి విద్యార్థినేతగా..**

విద్యార్థినేతగా హుజురాబాద్ నుండి వకుళాభరణం కృష్ణ మోహన్ రావు తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆయన ఎనిమిదో తరగతి నుండి విద్యార్థుల సమస్యలపై తన గళాన్ని వినిపించారు. విద్యార్థుల్లోకాన్ని ఐక్యం చేసి ఉద్యమిం చారు. హుజురాబాద్ పట్టణానికి చెందిన ఉపాధ్యాయ దంపతులు జగన్మోహన్రావు రమాభారతిల కుమారుడైన కృష్ణమోహన్ ప్రాథమిక, ఉన్నత విద్యాభ్యాసం హుజరా బాద్‌లోనే జరిగింది. ఇంటర్మీడియట్ ఇక్కడే పూర్తి చేశారు. తదనంతరం హైద రాబాద్ వెళ్లి ఉస్మానియా యూనివర్సి టీలో పీజీ చేయడంతో పాటు డాక్టర్ పట్టాను పొందారు. విద్యార్థి నాయకుడి గా

-2లో

# మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

### పోలీసు కమిషనర్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 1 :** వినాయక మండపాల వద్ద షీ టీం ప్రత్యేక నిఘాబీ మహిళల భద్రతే ప్రథమ ప్రాధాన్యం మహిళలు, యువతులు, బాలికల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ శ్రీ గౌస్ అలాం, ఐపీఎస్ గారు తెలిపారు. మహిళలపై జరిగే నేరాలకు “జీరో టాలరెన్స్” విధానాన్ని అమలు చేస్తామని ఆయన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ముఖ్యంగా వినాయక ఉత్సవాల సందర్భంగా కోలాటం, ఊరేగింపుల వద్ద షీ టీమ్స్ ప్రత్యేక నిఘా ఉంచుతాయని, ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, అభ్యంతరకర ఫోటోలు లేదా వీడియోలు తీసినా వెంటనే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.జిల్లాలో మహిళల రక్షణ కోసం షీ టీమ్స్ మరియు యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీమ్స్ నిరంతరం పనిచేస్తున్నాయని సీపీ తెలిపారు. విద్యార్థినులు, మహిళలు వేధింపులకు గురైనప్పుడు భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. కాలేజీలు, పాఠశాలల్లో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పని ప్రదేశాల్లో వేధింపులు లేదా బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

**అవగాహన, ఫిర్యాదులు, చర్యలు**

షీ టీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా 24 గంటల పహారా కొనసాగుతుందని, తక్షణమే ఫిర్యాదులకు స్పందిస్తామని సీపీ అన్నారు. గత నెలలో 24 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలి పారు. సోషల్ మీడియాలో (ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్) ఫోటోలు, వీడి యోలు పోస్ట్ చేసేటప్పుడు మహిళలు తమ వ్యక్తిగత భద్రతకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఫిర్యాదు వివరాలు గోప్యంగా ఉంచుతాం ఎవరైనా వేధింపులకు గురైనప్పుడు నేరుగా సంప్రదించలేనివారు 87126 70759 నెంబర్‌కు లేదా డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వవచ్చని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని సీపీ స్పష్టం చేశారు.

**నివేదిక ముఖ్యాంశాలు (ఆగస్టు నెల)**

ఆగస్టు నెలలో అందిన ఫిర్యాదుల ఆధారంగా 4 క్రిమినల్ కేసులు నమోదు. 10 మంది

-2లో

మొదటి పేజీ తరువాయి....

### నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో

## సీసీ కెమెరాల పాత్ర కీలకం



నేరాల గుర్తింపు, నిందితుల అరెస్టు, ట్రాఫిక్ నియంత్రణలో మంచి ఫలితాలు వచ్చాయని అన్నారు. ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారానే నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని అన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడుతుందన్నారు. ఈ యొక్క సీసీ కెమెరాల ఏర్పాటులో పోలీస్ శాఖ వారికి సహకరించి త్వరితగతిన ఏర్పాటు చేసినందుకు కృషి చేసిన స్థానికులను జిల్లా ఎస్పీ అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇది స్ఫూర్తితో మెట్ పల్లి పరిసర ప్రాంత ప్రజలు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు గమనించినప్పుడు వెంటనే 100 నెంబర్ కి లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో డిఎస్పీ రాములు, మెట్ పల్లి, కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్లు అనిల్, సురేష్ బాబు, ఎస్. ఐ లు కిరణ్ కుమార్, అనిల్,రాజు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## శాసనసభ ప్రజాభిప్రాయానికి వేదిక

స్వాగతిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నాయకులు బండ శంకర్, కొత్త మోహన్, గాజెంగి నందయ్య, గాజుల రాజేందర్, కల్లెపల్లి దుర్గయ్య, జున్ను రాజేందర్, గుంటి జగదీశ్వర్, చాంద్ పాషా, రాధాకిషన్, లైశెట్టి విజయ్, మహిపాల్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

వ్యక్తులకు కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్. 70 హాట్‌స్పాట్‌లలో నిఘా. 30 మంది పోకిరీలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని కౌన్సెలింగ్. ఒంటరిగా ప్రయాణించే మహిళలు T. SAFE APPను ఉపయోగించుకోవాలని, ఇది వారి ప్రయాణంలో భరోసా ఇస్తుందని సీపీ తెలిపారు. మహిళలను ఇబ్బందులకు గురి చేసిన వారికి కఠిన శిక్ష తప్పదని సీపీ గౌస్ ఆలం పునరుద్ఘాటించారు.

## హుజురాబాద్ కాషాయ...

సమస్యలపై ఎన్నో ఉద్యమాలు చేశారు. గల్లి నుండి ఢిల్లీ దాకా పోరాటాలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందారు. ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. రాష్ట్రస్థాయి జాతీయస్థాయి అగ్రనేతలతో వకుళాభరణం కు సంబంధాలు ఉన్నాయి. బీసీ సమస్యల పరిష్కారం కోసం నాడు ప్రధానిగా ఉన్న పీవీ నరసింహారావును ఢిల్లీలో కలిశారు. రామ్ విలాస్ పాశ్వాన్, జార్జి ఫెర్నాండెజ్, ఉమా భారతి వంటి నేతలు వకులాభరణంను పేరు పెట్టి పిలుస్తారు. అలాగే స్వర్గీయ నందమూరి తారకరామారావు, నారా చంద్రబాబు నాయుడు, మరి చెన్నారెడ్డి, నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, రోశయ్య, తమ్మినేని సీతారాం, ఎర్ర నాయుడు వంటి వారితో కలిసి పని చేశారు. ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వకలాభరణంను పిలిచి 2009లో హుజురాబాద్ కాంగ్రెస్ టికెట్ ఇచ్చారు. అప్పటివరకు ఎంతోమంది మహామహులకూరని కాంగ్రెస్ టికెట్ వకులాభరణం కృష్ణమోహన్ కు వచ్చింది. కానీ నాడు ఆయన అప్పటి మంత్రి ఈటల రాజేందర్ చేతిలో ఓటమి చెందారు. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వకుళాభరణం బీసీ కమిషన్ సభ్యుడు అయ్యారు. 2020లో ఈటల రాజేందర్ గులాబీ పార్టీకి రాజీనామా చేసిన సందర్భంగా కృష్ణమోహన్ బిఆర్ఎస్ లో చేరారు. కృష్ణ మోహన్ కు బీసీ కమిషన్ చైర్మన్ గా అవకాశం లభించింది. తాజాగా ఆయన బీజేపీ లో చేరడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం హుజురాబాద్ నియోజకవర్గానికి కాషాయ పార్టీలో నాయకత్వలేమి సమస్య ఉంది. ఈటల రాజేందర్ మల్కాజిగిరి ఎంపీగా గెలవడంతో ఆయన హైదరాబాద్ కే పరిమితం అయ్యారు. కాగా హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జిగా కృష్ణమోహన్రావును నియమిస్తారని ప్రచారం జరుగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో.. ఆయన బండి ఈటెల వర్గాలను సమన్వయం చేస్తూ ముందుకు తీసుకువెళ్లే అవకాశం ఉంది. అలాగే 2028 అసెంబ్లీ ఎన్నికల బిజెపి టికెట్ కూడా వకలాభరణం కే వస్తుందని పలువురు బీసీ సంఘం నేతలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే ఆర్ కృష్ణయ్య బిజెపిలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ఏది ఏమైనా బిజెపిలో వకులాభరణం చేరడం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# కెసిఆర్ వెనక గోతులు తవ్వేది ఆ ఇద్దరే

**-హరీష్ రావు, సంతోష్‌లపై కవిత సంచలన వ్యాఖ్యలు**

**-కాళేశ్వరం కుట్రల వెనక ప్రధాన సూత్రధాని హరీష్ రావు**

**-కెసిఆర్‌ను అడ్డంపెట్టుకుని ఆ ఇద్దరు భారీగా ఆస్తులు కూడబెట్టారు**

**-ఇద్దరి వెనక సిఎం రేవంత్ హస్తం ఉంది**

**-ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు**

**హైదరాబాద్,సెప్టెంబర్1(చురకలు)** : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్లే ఆయనకు చెడ్డపేరు వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు.కెసిఆర్‌ను బద్నాం చేసే పనిలో హరీష్ రావు, సంతోష్‌ల పాత్ర ఉందని, వారి వెనక సిఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలం ఉందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందులో ఐదేళ్లపాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు పాత్ర లేదా అని సూటిగా ప్రశ్నించారు. మాజీ ఎంపీ సంతోష్, హరీశ్‌రావు వల్లే కేసీఆర్‌కు చెడ్డపేరు వచ్చిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో కవిత మాట్లాడారు. కాళేశ్వరంలో చిన్నభాగం కుంగితే మొత్తం ప్రాజెక్టు పోయినట్లు- రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ జనం కోసం పని చేస్తే.. వాళ్లు ఆస్తుల పెంపుకోసం పని చేశారు. హరీశ్‌రావు, సంతోష్ నాపై ఎన్నో సార్లు కుట్రలు చేశారు. అయినా నేను నోరు మెదపలేదు. ఈ రోజు కేసీఆర్ బిడ్డగా నేను ఎంతో బాధపడుతున్నా. హరీశ్‌రావు, సంతోష్ వెనుక రేవంత్‌రెడ్డి ఉన్నారు. వారి మధ్య లోపాయకారి ఒప్పందం కుదిరింది. హరీశ్‌రావు, సంతోష్‌ను రేవంత్ రెడ్డి ఏవిరీ అనరు. నా తండ్రిపైనే బాణం వేస్తారు. కేసీఆర్ విరీద సీబీఐ దర్యాప్తు వేశాక పార్టీ ఉంటే ఏంటి? లేకపోతే ఏంటి? ఇది నా తండ్రి పరువునకు సంబంధించింది. నా లేఖ బయటకు వచ్చినా నేను ఎవరి పేర్లు బయటపెట్టలేదు. రేవంత్‌రెడ్డి ప్రీ-ప్లాన్డ్‌గా సీబీఐ దర్యాప్తుకు ఆదేశించారని అన్నారు. కేసీఆర్ హిమాలయ పర్వతం లాంటి వారు. ఆయనకు అవినీతి మరక అంటితే బాధగా ఉంది. నాకు పెళ్లి చేసేందుకు కూడా మా నాన్న ఆర్థిక ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి నా తండ్రిపై సీబీఐ దర్యాప్తుకు ఆదేశిస్తే నాకు బాధగా ఉండదా? కేసీఆర్‌ని నిన్న అన్ని మాటలు అంటుంటే, ఒక్కరు కూడా నోరు విప్పకపోవడం ఏంటి? రేవంత్.. విరీకు దమ్ముంటే.. లోపాయకారీ ఒప్పందం లేకపోతే నేను పేర్లు కూడా చెప్పా.. చర్యలు తీసుకోండని సవాల్ చేశారు. ఆ ఇద్దరు, ముగ్గురు నేతలే కేసీఆర్‌పై కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో హరీష్‌రావు, సంతోష్‌ది కీలకపాత్ర అని వెల్లడిరచారు. వీరిద్దరి వెనక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని.. వారిని కాపాడుతున్నారని ఆరోపించారు. నేనిప్పుడు మాట్లాడితే నా వెనుక ఎవరో ఉన్నారంటారని.. కానీ, అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సోషల్ విరీడియాలో నాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు బాధ్యుణ్ణి చేస్తూ రేవంత్ ప్రభుత్వం మా నాన్నపై సీబీఐ విచారణ వేసింది. నా కడుపు మండిపోతోంది. మా నాన్నకు డబ్బు, తిండిపై ఏనాడూ యావ లేదు. మా నాన్న పరువు పోతే మాకు బాధ.. వాళ్లకు ఏం లేదు. కాళేశ్వరం అవినీతిలో హరీష్‌రావుది మేజర్ పాత్ర. అందుకే హరీష్‌రావును ఇరిగేషన్ మంత్రిగా తొలగించారు. హరీష్‌రావు, సంతోష్‌రావు వల్లే కేసీఆర్‌కు ఈ పరిస్థితి దాపురించింది. కేసీఆర్‌ను అడ్డుపెట్టుకుని హరీష్, సంతోష్ భారీగా ఆస్తులు కూడబెట్టారు. హరీష్‌రావు, సంతోష్‌రావుకు డబ్బు మాత్రమే కావాలి. అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని విరీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత కంటతడి పెట్టుకున్నారు. బీసీల రిజర్వేషన్లపైనా బిల్ పెడతారు. కానీ, ఎందుకు సుప్రీం కోర్టు దాకా వెళ్లి పోరాడటం లేదు. బిహార్ కోసం తెలంగాణ బీసీ బిడ్డలను రేవంత్ బలి చేస్తున్నారు. తెలంగాణ జాగృతి నుంచి బిహార్ వెళ్లి విరీ బండారం బయటపెడతాం. సీబీఐ కాదు, ఇంకే విచారణ వేసినా కేసీఆర్ కడిగిన ముత్యంలా వస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# కాళేశ్వరంపై సిబిఐ విచారణ

**-కెసిఆర్‌తో అగ్రనాయకుల మంతనాలు**

**-కవిత వ్యాఖ్యలపైనా చర్చ జరిగినట్లు సమాచారం**

**-బిఆర్ఎస్ సోషల్ విరీడియా నుంచి కవిత పిఆర్‌వో తొలగింపు**

**హైదరాబాద్,సెప్టెంబర్1(చురకలు)** : ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, సంతోష్ రావులపై చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో దుమారం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు బీఆర్ఎస్ నేతలు క్యూ కడుతున్నారు. కవిత చేసిన వ్యాఖ్యలపై.. చర్చించనున్నట్లు- సమాచారం. మరోవైపు సిబిఐ విచారణకు ఆదేశాలతో ఉదయం నుంచి మాజీ మంత్రి కేటీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లోనే ఉన్నట్లు- తెలుస్తోంది. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి కూడా ఎర్రవల్లి చేరుకున్నట్లు- సమాచారం. మరికొందరు బీఆర్ఎస్ నేతలు హైదరాబాద్ నుంచి ఫామ్‌హౌస్‌కు బయలుదేరారు. అయితే.. ఇప్పటి వరకు కవిత బీఆర్ఎస్‌లో ఉందా లేదా అన్నదానికి నేటితో తెరపడిరదని చెప్పవచ్చు. ఈ క్రమంలో కవితపై బీఆర్ఎస్ ఎలాంటి యాక్షన్ తీసుకుంటుందనే దానిపై సర్వాంత్ర ఆసక్తి నెలకొంది. ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో మాజీ సీఎం కేసీఆర్‌ను భారత రాష్ట్ర సమితి నేతలు కలిశారు. కేటీఆర్, ప్రశాంత్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి తదితరులు ఆయనతో సమావేశమ య్యారు. కాళేశ్వరం అంశాన్ని సీబీఐకి అప్పగిస్తామన్న ప్రభుత్వ ప్రకటనపై చర్చించినట్లు- తెలుస్తోంది. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై ఆదివారం మాట్లాడిన మాజీ మంత్రి హరీశ్‌రావుకు మద్దతుగా భారత రాష్ట్రసమితి ఎక్స్‌లో పోస్టు చేసింది. ఇది ఆరడుగుల బుల్లెట్టు- అంటూ ఎక్స్‌లో రాసుకొచ్చింది. సింహం సింగిల్‌గానే వస్తుందంటూ హరీశ్‌రావును ఉద్దేశించి భారత రాష్ట్ర సమితి పోస్టు చేసింది. కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రచారాన్ని ఆధారాలతో సహా తిప్పికొట్టారని పేర్కొంది. మరోవైపు భారత రాష్ట్ర సమితి అధికారిక వాట్సప్ గ్రూప్‌ల నుంచి కవిత పీఆర్‌వోను పార్టీ తొలగించింది. కవిత ప్రెస్‌నోట్, వీడియో క్లిప్పులను సైతం వాట్సప్ గ్రూప్‌ల నుంచి తొలగించింది. అంతేకాకుండా హరీశ్‌రావు, సంతోష్‌కు వ్యతిరేకంగా ఉన్న వ్యాఖ్యల సారాంశాన్ని కూడా డిలీట్ చేసింది.

# మహిళల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్

**-మహిళా సంఘాలకే చేప పిల్లల పెంపకం బాధ్యతలు**

**--కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**హైదరాబాద్,సెప్టెంబర్1(చురకలు)** : మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్‌గా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ప్రజాభవన్ లో మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను చూసేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల వారు తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పరిస్థితిని రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 46 వేల చెరువులు చేప పిల్లల పెంపకానికి 122 కోట్లు- విడుదల చేశామని డిప్యూటీ- సీఎం తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో చేప, రొయ్య పిల్లల పెంపకం బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగిస్తామని ప్రభుత్వం ఆ మేరకు కార్యాచరణ రూపొందిస్తుందని డిప్యూటీ- సీఎం తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారి తో సోలార్ పవర్ ఎలాంట్ లు ఏర్పాటు- చేయించి ప్రభుత్వమే వారి నుంచి విద్యుత్ కొనుగోలు చేసి ఆదాయం సమకూర్చే కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో మహిళల చేత పెద్ద ఎత్తున వ్యాపారం చేయించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీ-శ్వరులుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించి మొదటి సంవత్సరంలో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ 21,600 కోట్లు- వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్టు- తెలిపారు. హై-టె-క్ సిటీ- పక్కన శిల్పారామం వద్ద ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా వారిని ప్రోత్సహిస్తుందని అన్నారు.

# వర్ష అర్పణం....! జలమయమైన రహదారులు,పంటపొలాలు

**-పక్కిర్ కొండాపూర్ గ్రామానికి నిలిచిన రాకపోకలు**
**-తెల్లవారు జామునుండి మండలంలో భారీ వర్షం**

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (01) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్ ,తిమ్మాపూర్,తిమ్మాపూర్ తండా, యమాపూర్,ఫకీర్ కొండాపూర్, వేములకుర్తి,బర్తిపుర్,మూలరాంపూర్, ఎర్దండి ,కేశపూర్,కోజన్ కొత్తూరు, కోమటి కొండాపూర్,వర్షకొండ, డబ్బా, ఎర్రపుర్,అమ్మక పెట్,ఇబ్రహీంపట్నం గ్రామలలో సోమవారం తెల్లవారు



జామున భారివర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తుంది.వర్షం కారణంగా రహదారు లు జలమయమయ్యాయి.పలు గ్రామాల కు రాకపోకలు నిలిచి పోయాయి. మండలంలోని అయా గ్రామలలో చెరువులు,కుంటలు అలుగు వెళ్ళి పంటచెలలోకి నీరు చెరి జల మయం అయ్యాయి.రెవెన్యూ అధికా రులు పోలీస్ అధికారులు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసి వర్షాభావ పరిస్థితుల దృశ్య ఇళ్లకే పరిమితం కావాలని సమాచారాన్ని అందజేసి ఆప్రమత్తం చేశారు.ఫకిర్ కొండాపూర్- యామా పూర్ గ్రామాల మధ్య ఉన్న హై లెవెల్ వంతెన నిర్మాణం దశలో ఉండగా తాత్కాలిక రహదారి జలమయం కావడంతో రాకపోకలు నిలిచాయి. గ్రామస్తులు మల్లపుర్ మండలం నడికుట నుండి ప్రయాణాలు కోనసాగిస్తున్నారు.అప్రోచ్ రహదారి జలమయమై నీటి ప్రవాహంలో కొట్టుకొని పోవడంతో ఇరు గ్రామాలకు రాకపోకలు నిలిచాయి.గోదవరి నదీతీరం కోమటికోండాపుర్, ఎర్దండి గోదావరి నది తీర ప్రాంతాలను పలు శాఖ ల అదికారులు పరిశీలించి ఉన్నతాధికారులకు సమాచారం అందజేశారు.మండలంలోని అయా గ్రామలలో వరి,మెక్కజోన్న,తదితర పంటలు జలమయమయ్యాయి.అది కారులు పంటలనష్టం పైన అంచన వేస్తున్నారు.

# విఘ్నములను బాపవయ్యా వినాయక రావా

**-పలు గ్రామాలలో అన్నప్రసాద వితరణ**
**-వివిధ రకాల నైవేద్యలు,ప్రత్యేక పూజలు**

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ (01) :** గ్రామ గ్రామాన గణేష్ ఉత్సవాలు ఘనంగా జరుగు తున్నాయి నవరాత్రుల్లో స్వామివారికి ప్రత్యేక అలంకరణలు,పంచామృత అభిషేకాలు అన్నప్రసాద కార్యక్రమాలతో వాడలు కిక్కిరిసిపోతున్నాయి.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని



గోదురు,తిమ్మాపూర్,తిమ్మాపూర్ తండా,యమాపూర్,ఫకీర్ కొండాపూర్, వేములకుర్తి, బర్తిపూర్,మూలరాంపూర్ ,ఎర్దండి,కోమటి కొండాపూర్,వర్షకోండ ,కోజన్ కొత్తూరు,కేశపూర్, ఇబ్రహీం పట్నం,డబ్బ,అమ్మకపేట్,ఎర్రపూర్ గ్రామాలలో సోమవారం ఆరవరోజు సందర్భంగా స్వామివారికి ప్రత్యేక హారతులు పంచామృత అభిషేకాలు నిర్వహించారు.పలు గ్రామాలలో గణేష్ ఉత్సవ మండప నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఉదయం సాయంత్రం స్వామివారికి వివిధ రకాల ప్రసాదాలను స్వామివారికి సమర్పిం చారు.అనంతరం భక్తులు భజన సంకీర్తనలు చేసి స్వామి వారికీ మొక్కలు చెల్లించుకున్నారు.ఈ కార్య క్రమంలో గణేష్ మండప నిర్వాహకులు, ఆయా గ్రామాల నాయకులు,మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యాలయం ఆకుపచ్చదనంతో నిండాలి

**-కార్యాలయాలలో వనమహోత్సవంలో ఇబ్రహింపట్నం ఎంపిడిఓ మహమ్మద్ సలిం**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (01) :** ప్రతి ప్రభుత్వ కార్యలయాలు ఆకుపచ్చదనంతో నిండేలా చుడలని జగిత్యాల జిల్లా



ఇబ్రహింపట్నం ఎంపిడిఓ మహమ్మద్ సలిం అన్నారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయం, మండల సమాఖ్య భవన ప్రాంగణంలో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. పలురకాల మొక్కలు నాటి సంరక్షణ చర్యలు తిసుకున్నారు.ప్రతి కార్యక్రమంలో మెక్కల ను నాటీ ప్రతి కార్యలయం పచ్చదనంతో నిపాలని సుచించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ బండారి మధు, ఏపీఎం శంకర్ ,ఏపీవో కొమురయ్య, టెక్నికల్ అసిస్టెంట్ లు వినోద్, గంగాధర్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ ,వివో ఏలు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# "ఓబిసి పోరుబాట" పుస్తకంపై సమీక్ష

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 01 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలకేంద్రం వివిఎస్ఆర్ గార్డెన్ లో సీనియర్ ఐఏఎస్ అధికారి, ఆలయ ట్రస్టు వ్యవస్థాపకులు పరికి పండ్ల నరహరి వ్రాసిన "ఓబీసీ పోరు బాట" పుస్తకం పై ఆదివారం సమీక్ష కార్యక్రమం నిర్వహించారు. మండలం లోని వివిధ గ్రామాల కుల సంఘాల నాయకులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగాపాల్గొన్న ధర్మారం మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు కొత్త నరసింహులు మాట్లాడుతూ ఐఏఎస్



సీనియ ర్ అధికారి పరికిపండ్ల నరహరి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని,ఓబీసీ ఐక్యతే ముఖ్యమని పేర్కొన్నారు.ఆలయ ఫౌండే షన్ సీఈఓ రమేష్ బాబు మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా సమాజానికి చేస్తున్న సేవ కార్యక్రమా లను,వివరించారు.పోరుబాట పుస్తకా లను పంపిణిచేశారు.గోపతి జనార్ధన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ ట్రస్ట్ డిప్యూటీ సి ఓ నాగరాజు,ఖిలా వనపర్తి మాజీ సర్పంచ్ కొండన్న మాజీ సర్పంచ్ మల్లన్న యాదవ్,మాలఐక్య వేదికరాష్ట్ర అధ్యక్షుడు బొల్లం మల్లేశం, కిషన్, సుధాకర్, కరసేవకుడు పత్తిపాక శంక రయ్య, న్యాయవాది బందెల రమేష్ గౌడ్,నరేష్ గౌడ్,పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు తిరుపతి,సిరి పురం తిరు పతి,జక్కుల మహేష్ యాదవ్,దాసరి రమేష్, కిషన్,గుర్రం రాజిరెడ్డి,ఎరుకల శంకర్,దుంపేటి కిరణ్,గట్ల రాజేందర్, గుమ్ముల సతీష్, బంధమీది రమేష్, సంగా వెంకటగిరి,చెల్ల శ్రీనివాస్,సంగా రాజమౌళి,తిరుపతి పాల్గొన్నారు.

## అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సన్మానం



**చురకలు విలేకరి,కోరుట్ల,సెప్టెంబర్ 1 :** కోరుట్ల పట్టణంలో అలీ ఫౌండేషన్ కోరుట్ల ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పట్టణంలోని ఏజేయం ఫంక్షన్ హాల్ లో సోమవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 2025లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ ప్రైవేట్ స్కూల్స్, ఇంటర్మీడియట్ విద్యార్థులను సన్మానించారు. పట్టణంలోని వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన ఉత్తమ ఉపాధ్యాయుడు, వైద్యుడు, అధికారి, సామాజిక కార్యకర్త,మౌజన్‌ని మెమెంటో,శాలువా,అవార్డు,నగదు బహుమతులతో ఘనంగా సన్మానించారు. సమాజంలో ప్రతిభావంతులను గుర్తించి గౌరవించే ఈ వేడుకను పాల్గొన్న ప్రతిఒక్కరు అభినందించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సురేష్ బాబు, అలీ ఫౌండేషన్ అధ్యక్షుడు మసూద్ అలీ అక్బర్, చీఫ్ ప్యాట్రన్ ఎం.ఇక్బాల్ అలీ, ప్రధాన కార్యదర్శి ఎం.యూసుఫ్ అలీ, మౌలానా మజార్ ఉల్ ఖాస్మీ, మాజీ కౌన్సిలర్ సజ్జు తదితరులు పాల్గొన్నారు.

## వర్మ యూత్ ఆధ్వర్యంలో పులిహోర వితరణ



**చురకలు విలేకరి,జగిత్యాల, సెప్టెంబర్ 1 :** జగిత్యాల పట్టణం శివవధీలో వర్మ యూత్ అధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక స్వామి వారికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులకు పులిహోర వితరణ చేపట్టారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు బుసాని శ్రీకాంత్ వర్మ,గౌతమ్ వర్మ, రాచర్ల ధీరజ్ వర్మ,రాచర్ల కరణ్ వర్మ,బుసాని శివ వర్మ,రాచర్ల రాహుల్ వర్మ, శ్రీకర్ వర్మ రిషికేష్ వర్మ,రోహిత్ వర్మ,శివ వర్మ,చందు వర్మ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదానం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి,సెప్టెంబర్ 01 :** ఈ సందర్భంలో మండలి సభ్యులు మాట్లాడుతూ – "అన్నప్రసాద కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటు న్నాము.భక్తుల సహకారం, సేవాభావం వలన ఈ కార్యక్రమం మరింత వైభవంగా జరిగింది" అని పేర్కొన్నారు.అలాగే భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ సమాజానికి తోడ్పడతామని మండలి సభ్యులు తెలిపారు. రాంనగర్ గణేష్ మండలి, మెట్పల్లి



# నీట మునిగిన పంటలకు రక్షణ చర్యలు చెప్పట్టాలి

**-ఇబ్రహింపట్నం మండల వ్యవసాయ శాఖ అధికారి అకు రాజ్ కుమార్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (01) :** నీట మునిగిన పంటల కు రక్షణ చర్యలు చెప్పట్టాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల వ్యవసాయ శాఖ అధికారి అకు రాజ్ కుమార్ అన్నారు.సోమవారం మండలం లోని కోమటి కోండాపుర్,ఎర్దండి గ్రామాలలో నీట మునిగిన పంటలను వరద నీరు వెళ్లిపోవడం తో ఆయా గ్రామాల్లో పంటల నష్టం సర్వేను ఇబ్రహింపట్నం మండల వ్యవసాయ శాఖ అధికారులు చేపటారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి క్షేత్రస్ధాయి లో పంటనష్టం అంచనాతో పాటు ఆయా పంటలలో ప్రస్తుతం చెప్పట్టా వాల్సిన చర్యలు గురించి మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ రైతులకి పలు సూచనలు చేశారు. మొక్కజొన్న మరియు పసుపు పంటలు అధిక నీటిని తట్టుకోలేవు కావున పొలం లో వర్షపు నీరు వెంటనే వెళ్ళిపోయే విధంగా కాలువలు ఏర్పాటు చేసు కోవాలని,వేరు వ్యవస్థకి గాలి వెలుతురు సక్రమంగా అందే విధంగా అంతర కృషి చేసుకోవాలని,ప్రస్తుతం మొక్కలు నేల నుండి పోషకాలు తీసుకోలేవు కాబట్టి ఎన్పికె 19:19:19 5 గ్రాముల/లీటర్తో పాటు ఫార్ములా 4 వంటి పోషకాల్ని కలిపి పిచికారీ చేసు కోవాలని,పసుపు కొమ్ము కుళ్ళిపోకుండా కాపాడుకోడానికి ట్రైకొడర్మా విరిడే 4-5కేజీ పశువుల పేడ లేదా మట్టిలో కలిపి చల్లుకోవాలి.లేదా కాపర్ ఆక్సి క్లోరైడ్ 1గ్రాము/లీటర్ నీటికి కలిపి మొక్క అడుగు తడిచే ల పచికారీ చేసుకోవాలి.వరి పొలం లో ముంపు నుండి తెరుకున్న తరువాత 15-20కేజీ యూరియా తో పాటు పోటాష్ 25కేజీ ఎకరానికి అందించాలని రైతులకు సుచనలు చేశారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు, ఎఇఒ లు రవళిక, సాయికృప రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో ఇద్దరు మైనర్ల అరెస్టు

**-ఆభరణాలు స్వాధీనం...త్వరగా ఛేదించిన పోలీసులు**



**చురకలు విలేకరి, ధర్మపురి, సెప్టెంబర్ 1 :** ధర్మపురి పట్టణంలోని కోలేటి మల్లికార్జున్ ఇంట్లో గత నెల 30వ తేదీన ఉదయం మల్లికార్జున్ ఇంట్లో లేని సమయంలో తాళం పగలగొట్టి ఇంట్లోని ఆభరణాలను కేసును పోలీసులు అతి త్వరగా చేదించారు.చోరీకి పాల్పడిన ఇద్దరు మైనర్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 22 .71తులాల బంగారు ఆభరణాలను,సుమారు 22లక్షల విలువ గల వాటిని పోలీసులు స్వాధీనపరుచు కున్నారు.ధర్మపురి సర్కిల్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో చోరీ కేసు వివరాలను జగిత్యాల డిఎస్పి రఘు చందర్ వివరించారు. ఆగస్టు 30వ తేదీన ధర్మపురి పట్టణంలోని కోలేటి మల్లికార్జున్ ఇంటికి తాళం వేసి ప్రతి నిత్యం లాగానే ఇంట్లో నుండి తన బట్టల షాప్ కు వెళ్లాడని తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చి చూసే సరికి ఇంటి తాళం పగలగొట్టి బీరువా లోని బంగారు ఆభరణాలు చోరీ జరిగిందని బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సిఐ రాం నరసింహారెడ్డి నేతృత్వంలో ఎస్సై ఉదయ్ కుమార్ కేసు నమోదు చేసి విచారణ చేయగా సిసి ఫుటేజ్, సాంకే తిక పరిజ్ఞానంతో దొంగతనం చేసిన ఇద్దరు మైనర్లను గుర్తించి వారిని వారి ఇంటి వద్ద అదుపులోకి తీసుకుని వారి వద్దనుండి 22.71 తులాల విలువల బంగారు ఆభరణాలను స్వాధీన పరుచు కున్నామని డిఎస్పి రఘుచందర్ తెలి పారు.త్వరగా కేసును చేదించి దొంగ తనానికి పాల్పడిన ఇద్దరు మైనర్లను అదుపులోకి తీసుకున్న ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాం నరసింహారెడ్డి, ఎస్ఐలు ఉదయ్ కుమార్ రవీందర్ కుమార్ ,హెడ్ కానిస్టేబుల్ రామస్వామి, కానిస్టే బుళ్లు రమేష్ నాయక్, రణధీర్ గౌడ్, మాటి రమేష్, ఆరిఫ్, మహేందర్, లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందిం చినట్లు డిఎస్పి తెలిపారు.ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని,వాటితో నేరాలను అదుపు చేయడంతో పాటు నేరానికి పాల్పడిన వారిని గుర్తించవచ్చు నని తెలిపారు.నగదు, ఆభరణాలను లాకర్లలో భద్రపరచాలను తెలిపారు.

**పోలీసులకు నగదు రివార్డు....**


ధర్మపురి పట్టణంలో గత నెల 30వ తేదీన జరిగిన దొంగతనం కేసులు త్వరగా చేదించిన పోలీసులను జిల్లా డిఎస్పి రఘు చందర్ నగదు రివార్డును అందించి సత్కరించారు. ధర్మపురి హెడ్ కానిస్టేబుల్ రామస్వామి, కానిస్టేబుల్ రమేష్ నాయక్,రణధీర్ గౌడ్, మాటి రమేష్, ఆరిఫ్, మహేందర్ లు నగదు రివార్డు అందుకున్నారు. డిఎస్పి రఘు చందర్ తో పాటు సిఐ రామ నరసింహారెడ్డి, ఎస్ఐలు ఉదయ్ కుమార్, రవీందర్ లు కానిస్టేబుల్ అభినందించారు.

# జగిత్యాలలో కరాటే బెల్టు టెస్టు



**చురకలు విలేకరి, కోరుట్ల, సెప్టెంబర్ 1 :** జగిత్యాల జిల్లా పట్టణంలోని పవన్ అకాడమీ శోటోకాన్ ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చారు. అబ్దుల్ ముజిల్ - బ్లాక్ బెల్ట్, శైమా మెహ్రీన్ - మెరూన్ బెల్ట్, అబ్దుల్ ముక్సిత్ - మెరూన్ బెల్ట్, బైరీ ప్రభాస్ - మెరూన్ బెల్ట్, అఫీరా ఖానం - బ్లూ బెల్ట్, మహమ్మద్ అబుజార్ - బ్లూ బెల్ట్, షేక్ అమన్ - బ్లూ బెల్ట్,అబ్దుల్ ఆది - ఎల్లో బెల్ట్ అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రాండ్ మాస్టర్ శ్రీనివాస్ రచ్చ (బ్లాక్ బెల్ట్ 7 డాన్), అరుముల్ల పవన్ (బ్లాక్ బెల్ట్ 5 డాన్), మాస్టర్ ఆకాష్ (బ్లాక్ బెల్ట్ 3 డాన్) పాల్గొన్నారు. గ్రీన్ వుడ్ పాఠశాల కరస్పాండెంట్ అబ్దుల్ మోయిస్ (డిస్ట్రిక్ట్ కరాటే వైస్ ప్రెసిడెంట్), ప్రిన్సిపాల్ ఉమెరియా సుల్తానా, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

# జాతీయస్థాయి పోటీలకు కేజీఆర్ విద్యార్థిని ఎంపిక



**చురకలు విలేకరి, జగిత్యాల, సెప్టెంబర్ 1 :** ఇటీవల గద్వాల జిల్లా ఉత్తనూర్ లో జరిగిన రాష్ట్రస్థాయి బాస్కట్ బాల్ టోర్నమెంట్ లో 75 జూనియర్ ఛాంపియన్ షిప్ టీంకి మెరుగైన ప్రతిభ కనబరిచిన కేజీఆర్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న వడ్డేపల్లి సుధన్వి జాతీయ స్థాయికి ఎంపికయ్యింది. జగిత్యాల జిల్లా నుంచి జాతీయస్థాయికి తమ విద్యార్థి ఎంపిక కావడం ఆనందంగా ఉందని పాఠశాల కరస్పాండెంట్ గంగారెడ్డి విద్యార్థిని అభినందించారు. జాతీయ స్థాయి పోటీలు ఈనెల సెప్టెంబర్ 2 నుంచి 9వ తేది వరకు పంజాబ్ లోని లూథియానా లో జరగనున్నాయి. స్కిర్మీస్ బాస్కట్ బాల్ అకాడమీ ఫౌండర్ శ్రీరామ్, సంపత్, విజ్ఞాన్, ఇచ్చిన కోచింగ్ లో ప్రతిభను కనబరిచి నేషనల్ బాస్కట్ బాల్ టోర్నమెంట్ టీంకు సెలక్ట్ అయ్యానని విద్యార్థిని పేర్కొన్నారు. జగిత్యాల నుంచి సుధన్వి నేషనల్ టోర్నమెంట్ లో పాల్గొననుంది. విద్యార్థి నేషనల్ టోర్నమెంట్ కు ఎంపిక కావడంతో పలువురు అభినందించారు.

## ఇబ్రహింపట్నంలో ప్రజావాణి కార్యక్రమం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం సెప్టెంబర్ (01) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రం లో సోమవారం తహసీల్ కార్యలయం లో ప్రజావాణి కార్యక్రమం జరిగింది.ఈసందర్భంగా పలుశాఖల కు చెందిన అదికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నరు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అదికారి అకు రాజ్ కుమార్, ఎంఇఓ బండారి మదు,సినియర్ అసిస్టెంట్ మంగ్యనాయక్,ఎపియం ఎ శంకర్, అంగన్వాడి సుపర్ వైజర్ శోభరాణి,ఎపిఓ కోమురయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ అసిస్టెంట్ అంకతి లింగరెడ్డికి సన్మానం



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , సెప్టెంబర్ 01 :** పటణంలోని కళనగర్ లో ఇటివల పదోన్నతి పోందిన స్కూల్ అసిస్టెంట్ బైయలోజికల్ సైన్స్ అంకతి లింగరెడ్డిని సోమవారం న్యాయవాది అలాల శంకర్,యామపుర్ సహకారసంఘం చైర్మన్ లు శాలువతో సన్మానించారు. ఈసందర్భంగా పదోన్నతి పోదటంపట్ల శు భాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు సహకారసంఘం డైరెక్టర్ గుజ్జె గంగాధర్, రాధరపు దేవదాస్, అరె రమేష్, పుప్పాల నాగేష్,అంకతి భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వట్టి వాగు వద్ద గణపతి నిమజ్జనానికి ఏర్పాట్లు



**చురకలు ప్రతినిధి, మెట్పల్లి ,సెప్టెంబర్ 01 :** జిల్లా కలెక్టర్ జి సత్యప్రసాద్ ఆదేశాలతో వట్టి వాగు వద్ద గణపతి నిమజ్జనం కొరకు ఏర్పాట్ల ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ టి మోహన్ కమిషనర్ మాట్లాడుతూ వట్టి వాగులో పూడిక తీయడం జరుగుతుందని వాగు చుట్టూ పరిసరాలను పరిశుభ్రం చేస్తున్నామని గణపతి నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గుంతలలో మొరం పోయడం జరుగు తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి నాగేశ్వరరావు,ఎ ఇ దీపక్,సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్,ఆర్ఐ అక్షయ్ కుమార్,టిఎంసీ సోమిడి శివ,ముజీబ్ , రాజశేఖర్,మహేందర్, సృజన్ పాల్గొన్నారు.

## దురిశెట్టి మనోహర్కు సన్మానం



**చురకలు ప్రతినిధి, మెట్పల్లి,ఆగస్ట్ 01 :** సబ్ డివిజనల్ అసిస్టెంట్ ఇంజనీర్ పనిచేస్తున్న దురుశెట్టి మనోహర్ ఈరోజు మెట్పల్లి పట్టణంలో విద్యుత్ రెడ్డి గార్డెన్స్ లో ఉద్యోగ విరమణ వేడుకల కార్యక్రమం తోటి ఉద్యోగులు మరియు ఆత్మీయుల మధ్యన చేపట్టగా వారికి టీ పీసీసీ నాయకులు మాజీ సర్పంచ్ హైకోర్టు న్యాయవాది కొమిరెడ్డి లింగారెడ్డి ఆధ్వర్యంలోఘనంగా సన్మానించి విధి నిర్వహణలో ఉన్నప్పుడు ఇబ్రహీంపట్నం మల్లాపూర్ మెట్పల్లి మండలాల్లో మరియు ఇతర కేంద్రాల్లో రైతులకు వృత్తిలో భాగంగా చేసిన సేవలను కొనియాడి ఇట్టి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నేతలు ఖమ్మం నాగరాజు చింతల పేట యాదవ సంఘం మాజీ అధ్యక్షులు ముక్కెర మల్లేష్ యాదవ్ విడిసి చైర్మన్ శేఖర్ లింగారెడ్డి మేడిపల్లి మాజీ సర్పంచ్ కుమారుడు ముగ్గు గణేష్ యువ నాయకుడు మధ్య వేణి వెంకీ మునిటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ ఫిలిం ద్వారా గ్రామాల్లో ఉన్న ప్రతిభ బయటికి వస్తుంది

**-లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రఘునాథ్ రెడ్డి**



**చురకలు విలేఖరి చిగురు మామిడి సెప్టెంబర్ 01 :** చిగురుమామిడి మండలంలోని అరకాల పల్లెలో సోమవారం రోజున బర్సాన షార్ట్ ఫిలిం సస్పెన్స్ థ్రిల్లర్ అనే షార్ట్ ఫిలిం ఆరకాల పల్లెలోని హనుమాన్ టెంపుల్ వద్ద లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘునాథ్ రెడ్డి షార్ట్ ఫిలిం ఆర్టిస్టులతో కలిసి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు అనంతరం లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రతిభను యువకుల ద్వారా బయటకి తీయడంలో షార్ట్ ఫిలిం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు బర్సానా షార్ట్ ఫిలిం సస్పెన్స్ థ్రిల్లర్ షూటింగ్ విజయవంతంగా పూర్తి చేసు కుని సన్నివేశాలు ప్రజలకు ఉపయోగ పడేలా ఉండాలని కోరుతున్నారు అలాగే ఈ షార్ట్ ఫిలింలో ఆరకాల పల్లె గ్రామ స్తులు యువకులు సన్నివేశాలు చేయడం అభినందనీయ మన్నారు అనంతరం గ్రామంలో తదితర పరిసర ప్రాంతాల్లో షార్ట్‌ఫిలిం షూటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్- మహిపాల్ రెడ్డి గుణుకుల DOP- అనుమాండ్ల మణికంఠ రెడ్డి, హీరో- రాజేష్ కాదర్ల ,హీరోయిన్- రవళి జినుకల అసిస్ట్ డైరెక్టర్ - కొమ్మెర నాగార్జున్ రెడ్డి ఇంచార్జ్ అరకాల మహేందర్ రెడ్డి ఆర్టిస్టులు గ్రామస్తులు అరకాల కనకవ్వ అనుమండ్ల కనుకవ లక్ష్మి కొమెర భూపతిరెడ్డి గాదే రాజిరెడ్డి గునుకుల శ్రీకాంత్ రెడ్డి తదితరులున్నారు.

# గని పురస్కారం అందుకున్న ఓసిపి-1, అండ్ సి.హెచ్.పి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 1 :** సింగరేణి సంస్థ గత సంవత్సరం డిసెంబర్ 09- నుండి 21-డిసెంబర్ వరకు నిర్వహించిన 55వ భద్రత వారోత్సవాలలో రామగుండం-3 ఏరియా లోని ఓసిపి-1 ఉపరితల గని సింగరేణి సంస్థలో ఉత్తమ పర్యావరణహిత (ఎకో ఫ్రెండ్లీ)గని, అలాగే సి.హెచ్.పి తృతీయ పురస్కారానికి ఎంపికైనవి. ఇట్టి పురస్కారాన్ని ఆదివారం శ్రీరాంపూర్ ఏరియా ఆధ్వర్యంలో నిర్వహించిన 55వ భద్రత వారోత్సవాల వేడుకలలో ఉన్నతాధికారుల చేతుల మీదుగా గని తరపున ఓసిపి-1 ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, పర్యావరణ అధికారి కె.కిషన్, సిహెచ్పి తరపున డిజియం కాశీ విశ్వేశ్వర రావు అందుకున్నారు. దీనిని పురస్కరించుకొని సోమవారం జి.యం. కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇట్టి పురస్కారాన్ని ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ఏరియా పర్యావరణ అధికారి కె.కిషన్, డిజిఎం కాశీ విశ్వేశ్వర రావు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు కు అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జి.యం. మాట్లాడుతూ ఒసిపి-1 ఉత్తమ పర్యావరణహిత (ఎకో ఫ్రెండ్లీ) గని పురస్కారం సాధించినందుకు అధికారులకు, ఉద్యోగులకు, కార్మిక సంఘాల నాయకులకు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు, ఈ పురస్కారం సాధించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగస్వాములైన ప్రతీ ఒక్కరికి అభినందనలు, శు భాకాంక్షలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో ముున్ముందు మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మేనేజర్ రమేష్, సేఫ్టీ ఆఫీసర్ అజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# వేధింపులకు గురి అయితే పేటీఎంకు సమాచారం ఇవ్వండి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 1 :** వేధింపులకు గురి అయితే నేరుగా పోలీస్ స్టేషన్‌కు షీ టీం కు సమాచారం ఇవ్వాలని స్నేహలత అన్నారు.రామగుండం సి.పి ఆదేశాల మేరకు,పెద్దపెల్లిలోని సెంట్ ఆన్స్ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్,గుడ్ టచ్, బ్యాడ్ టచ్,ఎవరైనా చెడుగా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలని, మరియు వాటి నుంచి ఎలా బయట పడటంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని,ఎవరైనా వేధింపులకు గురిచేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని,అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్ల యితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు మౌనిక,సురేష్ మరియు, హెడ్ మాస్టర్ స్నేహలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గణేశుల వద్ద కుంకుమ పూజలు అన్నదానాలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్1 :** కమాన్ పూర్ మండలంలో వివిధ గ్రామాల్లో సోమవారం గణేష్ మండపాల వద్ద కుంకుమ పూజలతో పాటు అన్నదాన కార్యక్రమాలను భారీ ఎత్తున నిర్వహించారు. కమాన్ పూర్ గ్రామ పరిధిలో సుభాష్ నగర్ ,పిల్లి పల్లె బాపూజీ నగర్, గుండారం రాజేంద్రనగర్, పేరా పల్లి, జూలపల్లి, నాగారం ,పెంచికలపేట తదితర గ్రామాల్లో మహిళలు గణేష్ మండపాల వద్ద పూజలు నిర్వహించి కుంకుమ పూజలను నిర్వహించారు. అలాగే మాయా గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో గల శ్రీ నగర్ లో జంట పూజలకు గాను పెదగందం విజయ లక్ష్మి& విజయకుమార్ ఎంబీబీఎస్ దంపతులు, బొజ్జ శ్రీదేవి & చారీ, హారీకా&వేణు దంపతులు, బొజ్జ స్వాతి&సాయి దంపతులు, ముక్త స్వాతి&సంతోష్ దంపతులు, గోలి సరిత &రాజేందర్ దంపతులు పాల్గొంటున్నారు.

## ఈ నెల 13న జాతీయ మెగా లోక్ అదాలత్



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 01 :** ఈ నెల 13న జాతీయ మెగా లోక్ అదాలత్ జరగనుందని, వీణవంక మండల ఫిర్యాదిదారులు, ముద్దాయిలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వీణవంక ఎస్ఐ తిరుపతి కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..రాజీమార్గమే రాజ్యామార్గమని అన్నారు. చట్ట సమ్మతమైన రీతిలో వివాదాలు పరిష్కరించడమే లోక్ అదాలత్ ప్రధాన ఉద్దేశమని ఆయన తెలిపారు. రాజీపడదగిన కేసుల్లో ఇరువర్గాలు ఆలోచించి పరిష్కరించు కోవాలని సూచించారు. చిన్న చిన్న వివాదాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. కేసులతో వివాదాల దారితీస్తుందని ఎస్ఐ పేర్కొన్నారు.

## గ్రామస్తుల సన్మానం



**చురకలు విలేఖరి వీణవంక సెప్టెంబర్ 01 :** వీణవంక మండల పరిధిలోని కొండపాక గ్రామానికి చెందిన పానుగంటి పోశయ్య శారద దంపతుల ప్రధమ పుత్రుడు పానుగంటి అభినవ్ 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యా బోధన పూర్తి చేసుకొని హైదరాబాద్ ఘట్కేసర్ లో ఆ తర్వాత ఘట్కేసర్ లో శ్రీనిధి ఇన్స్టిట్యూట్ బీటెక్ పూర్తి చేసుకొని ఇండియన్ నావిలో పరీక్షలు ఉత్తీర్ణత సాధించి ఉద్యోగం ఎంపికయ్యాడు. ఇండియన్ నావి తాళం లో ఉద్యోగం సాధించి ఒడిస్సా రాష్ట్రంలో నాలుగు నెలల కాలపాటు శిక్షణ పూర్తి చేసుకొని స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా గ్రామ ప్రజలు స్వాగతం పలికి శాలువా సత్కరించి పూలగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఈదునూరి కుమార్,సతీష్ ,పూరెల్ల కుమార్ అంబాటి చందు మిడిదొడ్డి మధు కత్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రఘురామ్ సంస్మరణలో పాల్గొన్న జిల్లా బిసి రాజ్యాధికార సమితి జిల్లా నాయకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట సెప్టెంబర్ 01 :** హన్మకొండలో బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేష్ గారి తండ్రి కీర్తి శేషులు స్వర్గీయ రఘురామ్ గారి సంస్మరణ కార్యక్రమం సోమవారం జరిగింది. స్వర్గీయ రఘురాం గారి సంస్కరణ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బిసి రాజ్యాధికార సమితి జిల్లా నాయకులు మేర్గు నాగభూషణం,యెల్లె బాలకృష్ణలు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు.

## నూతన ట్రాక్టర్‌ను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 1 :** కమాన్ పూర్ మండలానికి చెందిన వీరారెడ్డి అనే రైతు కొనుగోలు చేసిన ట్రాక్టర్ను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు సోమవారం ప్రారంభించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు చేతుల మీదుగా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన రైతు వీరారెడ్డి నూతన ట్రాక్టర్‌ని ప్రారంభించి ఆ రైతుకు శుభాకాంక్షలు వైనాల రాజు తెలియజేశారు. ఇందులో డైరెక్టర్ నరేందర్ రెడ్డి,గడ్డం శీను,కొలిపాక అఖిల్,జక్కుల రాజేశం,శ్రీనివాసరెడ్డి,దివాకర్,కామెర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కంట్రిబ్యూటరి పెన్షన్ రద్దు చేయాలి

**-ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 1 :** సెప్టెంబర్ 1, 2004 నుండి ప్రవేశ పెట్టిన సిపిఎస్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ జగిత్యాల జిల్లా చేర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి, జిల్లా కన్వీనర్ కందుకూరి రవి బాబు అన్నారు.సోమవారం తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా టీజీఈజెఏసీ భాగ స్వామ్య సంఘాల నాయకులు, ఉద్యో గులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, రిటైర్డ్ ఉద్యోగులు నల్ల బ్యడ్జీలు ధరించి ఉద్యో గుల పాలిట శాపంగా మారిన కంట్రీ బుటరి పెన్షన్ విధానం అంతమయ్యే వరకు విశ్రమించకుండా పాత పెన్షన్ విధానాన్ని సాధించుకోవాలని సంకల్ప బలంతో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు, నల్ల చొక్కాలు ధరించి సీపీఎస్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ మిర్యాల నాగేందర్ రెడ్డి, జిల్లా కన్వీనర్ కందు కూరి రవిబాబులు మాట్లాడుతూ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావుల పిలుపు మేరకు సిపిఎస్ పెన్షన్ విధానాన్ని ఖండిస్తూ ప్రభుత్వ ఉద్యోగులందరూ సెప్టెంబర్ 1ని విద్రోహ దినంగా పాటిస్తున్నామని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని ప్రస్తుత ప్రభుత్వం మేనిఫెస్టోలో పోందుపరచిన సందర్భంగా వెంటనే స్పందించి నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరారు.పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసే వరకు ఉద్యోగ సంఘాల పోరాటం ఆగదని అన్నారు. తదుపరి సోమవారం మధ్యాహ్నం 03.00 గంటలకు హైదరాబాద్ ఆర్టీసి కళా భవన్ లో జరిగే పాత పెన్షన్ సాధన పోరాట సభకు అధిక సంఖ్యలో సభ్యులు హాజరు కావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో జేఏసీ కో చైర్మన్లు ఎండీ. వకీల్, మచ్చ శంకర్, తుంగూరి సురేష్, ఎన్నం రాంరెడ్డి, హరి అశోక్ కుమార్, ఎల్లా గంగరాజాం, శ్యామ్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి అమరేందర్ రెడ్డి,టీజివో జిల్లా కార్యదర్శి మామిడి రమేష్, ట్రెసా చేలుకల కృష్ణ, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అరుణ, జిల్లా నాయకులు ఎస్టీయు భైరం హరికిరణ్, టీఆర్టీఎఫ్ శ్రీనివాస్ గౌడ్, యూటీఎఫ్ భూమేశ్వర్, నరేందర్, మహమూద్, సాహెద్ బాబా, గణేష్,రవీందర్,విశ్వనాథం, రవిచంద్ర, రవీందర్, హన్మంత రెడ్డి, ప్రభాకర్ రావు,రాజేందర్,రవి కుమార్, రాములు, సుగుణాకర్,శ్రీనివాస్ స్వామి, హరిప్రసాద్, ప్రమోద్, మధుకర్, నారాయణ,రాజేందర్,ముజేహిద్ ఖాన్,చంద్రయ్య,శైలజ,శ్రావణి, నారాయణ,దివ్య,సృజన,లక్ష్మి, లావణ్య, బేగ్,ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, రిటైర్డ్ ఉద్యోగులు, పాల్గొన్నారు.

# జిల్లాలోని సమస్యలను పరిష్కారించాలి

**-జిల్లా కలెక్టర్‌కు విన్నవించిన బీజేపీ నాయకులు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, సెప్టెంబర్ 1 :** జగిత్యాల జిల్లా బిజెపి శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ నియోజకవర్గాలలో గల సమస్యలపై జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ను సోమవారం జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు మాట్లాడుతూ కోరుట నియోజక వర్గంలోని ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని రీఓపెన్ చేయాలని, జగిత్యాల జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపి బాధ్యులు పై చర్యలు తీసుకోవాలన్నారు. ధర్మపురిలో గల దేవస్థానాన్ని ప్రసాద్ స్కీం కిందికి తీసుకురావాలని, ధర్మపురి ని డివిజన్ కేంద్రంగా మార్చాలని, ధర్మపురిలో బస్సు డిపో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నల్గొండ తిరుపతి, పిల్లి శ్రీనివాస్, వడ్డే పల్లి శ్రీనివాస్ కళావతి, దశరథి రెడ్డి, భూమి రమణ కుమార్, సాంబారి కళావతి, జుంబర్తి దివాకర్, పట్టణ అధ్యక్షులు కుక్క గంగాధర్, ఆముద రాజు, తదితరులు పాల్గొన్నారు.

## 8 లక్షలతో
# రోడ్లు డ్రైనేజీ పనుల ప్రారంభం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 1 :** కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో 8 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ మరియు సైడ్ డ్రైన్ల పనులను ఇన్చార్జి ఎంపిఓ గ్రామ కార్యదర్శి అల్వాల మారుతి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ పనులు4 లక్షల వ్యయంతో సగర సంగం భవనం ముందు ఏర్పాటు చేయుట కొరకు. కిష్టం పల్లె హనుమాన్ టెంపుల్ నుండి రెండు లక్షలతో సైడ్ కడారి మధునయ్య ఇంటి నుండి కాటం శంకర్ ఇంటి వరకు. 2 లక్షలతో సైడ్ డ్రైనేజీ నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మారుతి, భూపెల్లి రాజయ్య, రేవెల్లి శంకర్, అనవేన సదయ్య, సాగర్ల నరేష్, రేవల్లి రాజయ్య, మాజీ వార్డు సభ్యుడు పో తుల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్థూపానికి
# బిఆర్ఎస్ పార్టీ నేతల ఘన నివాళి



**-తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేసిన బీఆర్ఎస్ నాయకులు**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 01 :** రాజన్న సిరిసిల్ల జిల్లా లోని మిడ్ మానేరు వద్ద జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట ఆగయ్య ఆధ్వర్యంలోబిఆర్ఎస్ పార్టీ నాయకులు అమరవీరుల స్థూపానికి ఘన నివాళులు అర్పించారు.తదుపరి తెలంగాణ తల్లికి విగ్రహానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్ల నాయకులు ఎల్లారెడ్డిపేట మండల నాయకులు,కార్యకర్తలుపాల్గొని కాలే శ్వరం ప్రాజెక్టు ద్వారా మిడ్ మానేరుకు నీరు మిడ్ మానేరు నిండింది.ఈ సందర్భంగా గంగమ్మ తల్లికి బి ఆర్ ఎస్ శ్రేణులు ప్రత్యేక పూజలు చేశారు.

## వార్షికోత్సవ సందర్భంగా అన్నదానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 01 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని రాయల్ యూత్ అసోసియేషన్ వారు 5వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం వినాయక మంటపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.వినాయకుని కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు నాయకులు ఆ ఏరియాకు సంబంధిం చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు మొక్కులు చెల్లించుకున్నారు,వారికి గ్రామ పురోహితులు రాచర్ల హనుమాన్ల శర్మ తీర్థప్రసాదాలు వితరణ చేశారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో టీమ్ రైడర్ యూత్ అసోసియేషన్, పదవ వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పాల్గొన్నవారందరికీ నిర్వాహకులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.బీసీ కాలనీ కి చెందిన మహిళలు వార్షికోత్సవం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన వినాయక మంటంలో కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు.వినాయకునికి 18 రకాల ఫలహారాలు సమర్పించుకున్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ సెప్టెంబర్ 1 :** 2004లో ప్రవేశపెట్టిన సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలతో కమాన్ పూర్ మండల పరిషత్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్.ఎరుకల వంశీకృష్ణ, మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో అల్వాల మారుతి,అల్లి రామ్మోహన్,జంజర్ల అమల,సూది రెడ్డి ప్రవళిక,అమీనా భాను, టైపిస్ట్ బి సుజాత జూనియర్ అసిస్టెంట్ శ్రీలత గోలి తేజ,ఎస్ కే కాజా అలీ, తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాల్లో
## గణపతి 'హెూమం', అన్నప్రసాద వితరణ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, సెప్టెంబర్ 01 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం శ్రీ అమరేశ్వర స్వామి ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గణపతి హెూమంతో పాటు భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. ఆలయ ప్రధాన అర్చకులు గంట్యాల విద్యాసాగర్ గణపతి హెూమం బండారి గంగాధర్, పెద్దూరి భరత్,వేముల శేఖర్, నక్క సురేష్, గాలిపల్లి మహేష్, వేముల పరమేష్, ద్యావనపల్లి అశోక్ దంపతులచే ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.కార్య క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.ఆదర్శయూత్ ఆధ్వర్యం లో మెయిన్ రోడ్డు సమీపంలో నవరాత్రి ఉత్సవా లు నిర్వహిస్తున్న గణపతి మండపం వద్ద నిత్యఅన్నప్రసా ద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

# సంప్రదాయ రీతిలో భాగవత సప్తాహాలు ప్రారంభం



**రామ కిష్టయ్య సంగన భట్ల...**

రాష్ట్రంలోని సుప్రసిద్ద పుణ్యక్షేత్ర మైన ధర్మపురి పట్టణానికి ప్రత్యేకత ఉంది. గంభీర గౌతమీ (గోదావరి) నది తీరంలో వెలసిన తీర్థంగా, పలు దేవాలయాల సమాహారంతో క్షేత్రంగా, తన ఆస్థాన కవిగా,ఆస్థానానికి వన్నె తెచ్చిన కన్నడ ఆదికవిగా భావింప బడే, విక్రమార్జున చరిత్ర కావ్య కర్త పంప మహా కవి,ఆ కావ్యాన్ని తనకు అంకితం ఇచ్చిన సందర్భంగా, వేముల వాడ రాజధానిగా పాలించిన చాళుక్య రాజు రెండవ అరి కేసరి ద్వారా దానమీయ బడిన బ్రాహ్మణ అగ్రహారంగా నేపథ్యం కలిగిన నేల ఇది. దేశంలోనే అరుదైన బ్రహ్మ విష్ణు మహేశ్వరుల త్రైమూర్త్య నిలయంగా విరాజిల్లుతోంది. అంతే కాదు..ఆర్ష విజ్ఞాన సంపత్తికి, సనాతన సంప్రదాయ ఆచరణలకు అనాదిగా పట్టుకొమ్మగా నిలిచి,ధర్మ ప్రచార కేంద్రంగా,సభ్యతా సంస్కృతులకు ఆలవాలంగా ఉన్న ధర్మపురి తన ప్రాచీన వారసత్వ ఆచార వ్యవహారాలను కొనసాగిస్తూనే ఉంది.అలా ఏటా భాద్ర పద శుద్ధ సప్తమి నుండి పౌర్ణమి వరకు లబ్ధ ప్రతిష్ఠులు పౌరాణికులచే భాగవత పురాణ ప్రవచనాలు జరుగు తుండడం క్షేత్ర వాసుల పురాకృత సుకృత ఫలితమే మరి.ఈ ఏడు ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన అంతర్గత శ్రీ రామ లింగేశ్వర స్వామి ఆలయంలో, దేవస్థానము,శ్రీ శారదా మహిళా మండలి సంయుక్త నిర్వహణలో శృంగేరీ పీఠం ఆస్థాన పౌరాణికులు, పండితులు బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వరశర్మ భాగ వత పురాణసప్తాహం కొనసాగిస్తున్నారు.

**భాగవత పురాణ శ్రవణం ద్వారా ముక్తి లభ్యం**

భాగవత పురాణ శ్రవణం ద్వారా కలియుగంలో ముక్తి లభించగలదని, భక్తిశ్రద్ధ లతో భారత ప్రాచీన ఆర్ష విజ్ఞానానికి మూలాధారాలైన పురాణాల ను శ్రవణం చేయాలని పౌరాణికులు, పురాణం మహేశ్వర శర్మ ఉద్ఘాటిం చారు.క్షేత్రంలో శ్రీరామలింగేశ్వరాల యంలో శ్రీశారదా మహిళా మండలి, దేవస్థానం సౌజన్యంతో ఆయన సప్తాహ కార్య క్రమాన్ని ప్రారంభించారు. సనక సనందాదులు నారదునికి తెలిపిన విధానాన్ని, నారద పూర్వజన్మ వృత్తాం తాన్ని, పాండవుల మహా ప్రస్తానాన్ని, పరీక్షిత్తు పూర్వజన్మ నేపథ్యాన్ని సోదాహరణంగా పౌరాణికులు మహేశ్వర శర్మ శ్రవణానందంగా చేసిన ప్రవచనాన్ని క్షేత్ర వాసులు విని తరించారు. అధిక సంఖ్యలో మహిళలు హాజరైనారు. అంతకు ముందు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం, స్థానిక శారదా మహిళా మండలి ఆధ్వర్యంలో దేవస్థానం పక్షాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్, సూపరింటెండెంట్ కిరణ్ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ అభిషేకం పురోహితులు బొజ్జరాజగోపాల్, సిబ్బంది శారదా మహిళా మండలి సభ్యులు,స్థానిక మహిళలు దేవస్థానం నుండి మేళతాళాలతో పాలెపు బద్రీనాథ్ శర్మ గారి ఇంటివద్ద ఉన్న బ్రహ్మశ్రీ పురాణం మహేశ్వర శర్మను పూలమాల శేష వస్త్రంతో దేవస్థానం అద్యక్షులు జక్కు రవీందర్ సన్మానించడం జరిగింది.అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంనకు ఆహ్వానించి, దేవస్థానంలో గల వేదికపై భాగవత గ్రంథానికి పూజచేసి ప్రవచన కార్యక్రమము ప్రారంభించారు.

## అండర్ 18 షాట్ పుట్ లో నితిష ప్రతిభ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 1 :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాల గర్రేపల్లి విద్యార్థిని ఏ. నితిష ఎస్ జి ఎఫ్ అసోసియేషన్ స్టేట్ లెవెల్ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని పాలమూరు యూనివర్సిటి లో ఆగస్ట్ నెల 30న జరిగిన అథ్లెటిక్స్ అండర్ 18 షాట్ పుట్ లో పాల్గొని తన యొక్క ప్రతిభను కనబరిచినది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సిఎచ్. గిరిజ విద్యార్థినికి అభినందనలు తెలియజేయడం జరిగినది. అనంతరం మాట్లాడుతూ చదువుల్లో, ఆటల్లో,పాటల్లో రాణిస్తున్నందుకు చాలా గర్వ కారణంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రిన్స్ పాల్ ఎం. మంజుల, జూనియర్ వైస్ ప్రిన్స్ పాల్ ఎస్. సృజన, వ్యాయామ ఉపాధ్యాయురాలు తో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కేశవరావు అధ్యక్షతన ఎడ్యుకేషన్ పాలసీ ఏర్పాటు

**హైదరాబాద్,సెప్టెంబర్ 1(చురకలు):** తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ ఏర్పాటుకు సోమవారం కమిటీని ఏర్పాటు- చేసింది. ఈ కమిటీ- చైర్మన్‌గా ప్రభుత్వ సలహాదారుడు కె. కేశవరావును నియమించింది. ఆయనతో సహా ఏడుగురు సభ్యులతో కమిటీ-ని ఏర్పాటు- చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సెప్టెంబర్ 9వ తేదీన ఈ కమిటీ-.. తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది.

## పాత పెన్షను విధానాన్ని పునరుద్ధరించాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 1 :** ఉద్యోగులను అవసాన దశలో ఆదుకోవడానికి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పలువురు వక్తలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పెద్దపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మూలసాలలో పెన్షన్ విద్రోహ దినోత్సవం సందర్భంగా సోమవారం భోజన విరామ కాలంలో నిరసనను తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఆయా రాష్ట్రాల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే సిపిఎస్ ను రద్దు పరిచి, ఓపిఎస్ ను పునరుద్ధరించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాలకు ఉందన్నారు. అదే బాటలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. 2022లో రాజస్థాన్లో అశోక్ గెహ్లాట్, ఛత్తీస్ గఢ్ భూపేష్ బఘేల్, 2023లో హిమాచల్ ప్రదేశ్ లో సుక్వీందర్ సింగ్ సుఖు, జార?ండ్ లో హేమంత్ సోరెన్, పంజాబ్ రాష్ట్రంతో కలిపి మొత్తం ఐదు రాష్ట్రాలు పాత పెన్షన్ విధానాన్ని తిరిగి అమలు చేశాయని గుర్తు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్దార్ అబ్దుల్ హైజావీద్, దబ్బెట రాములు, కూకట్ల తిరుపతి, లోకె సదానందం, బాదం జ్యోతి, మానుపాటి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## అడ్యాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ బొగ్గు ఉత్పత్తి వివరాలు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 1 :** సింగరేణి సంస్థ అడ్యాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ బొగ్గు ఉత్పత్తి వివరాలను జిఎం కొలిపాక నాగేశ్వరరావు వెల్లడించారు. ఆగస్టు నెల బొగ్గు ఉత్పత్తి వివరాలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ కొలిపాక నాగేశ్వర రావు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కు ఆగస్టు నెలలో నిర్దేశించిన 1.60 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.12 లక్షల టన్నులు అనగా 08 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందని, అదేవిధంగా 0.13 టన్నులు రవాణా చేయడం జరిగిందన్నారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి కృషి చేయాలని అన్నారు.

# పలు వినాయక మండపాలను సందర్శించిన రాజేందర్ రావు



**చురకలు ప్రతినిధి కరీంనగర్ సెప్టెంబర్ 1:** గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పలు వినాయక మండపాల వద్ద సోమవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేం దర్ రావు సోమవారం విస్తృతంగా పాల్గొన్నారు. కరీంనగర్లో బుట్టి రాజారాం కాలనీ, కోతిరంపూర్ చౌరస్తా, లక్ష్మీనగర్, కిషన్ నగర్ తో పాటు పలు చోట్ల వినాయక విగ్రహాల వద్ద రాజేందర్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కరీంన గర్ ప్రజలు సుఖ సంతోషాలతో అష్టైశ్వ ర్యాలతో విలసిల్లాలని స్వామివారిని రాజేంద్రరావు వేడుకున్నారు. బుట్టి రాజారాం కాలనీ, కోతిరాంపూర్ చౌరస్తా, లక్ష్మీ నగర్, కిసాన్ నగర్ లో అన్నదాన కార్యక్రమాన్ని రాజేందర్ రావు ప్రారంభించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు, మహిళలందరికీ రాజేందర్ రావు భోజనం వడ్డించారు. వినాయక మండపాల నిర్వాహకులు, స్థానిక ప్రజలు రాజేందర్ రావు కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు రావు మాట్లాడుతూ వినాయక నవరోత్రోత్సవాల సందర్భంగా కరీంనగర్లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లువిరుస్తుందని పేర్కొన్నారు. ప్రతి వాడలో స్వామివారికి ప్రత్యేక పూజలు ఘనంగా జరుగుతున్నాయని ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. గణనాథుని కృప వల్ల కరీంనగర్ అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించినట్లు రాజేంద్రరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ నాయకులు, ఆయా కాలనీల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టీయూ జిల్లా కార్యవర్గం ఎన్నిక





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ సెప్టెంబర్ 1:** పెద్దపల్లి జిల్లా పీఆర్ టీయూ తెలంగాణ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి, సం ఘం రాష్ట్ర గౌరవ అధ్య క్షులు పాతూరి రాజిరెడ్డి, పరిశీలకులు రాజేశ్వరయ్య చారి తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా చొల్లేటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పూలిపాక కిషన్ ఏకగ్రీ వంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. డిఎస్సీ 2003 ఉపాధ్యాయ, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని సమావేశంలో తీర్మానించారు. కొత్తగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు పలువులు సంఘం నాయకులు, సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు జాడి మహేష్, నర్సింగరావు, గోపాల్, దేవేందర్, ప్రభాకర్, సంజీవ రెడ్డి, జయేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## షాంఘై సదస్సులో అరుదైన ఘట్టం

**న్యూఢల్లీ,సెప్టెంబర్1(చురకలు):** సాధారణంగా పెద్దపెద్ద సదస్సుల్లో దేశాధినేతలు వేర్వేరు కార్ల కాన్వాయ్‌ల్లో వేదికల వద్దకు చేరుకొంటారు. కానీ, తింజియన్‌లోని షాంఘై సహకార సదస్సులో మాత్రం భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ఒకే కారులో బయల్దేరి వేదిక వద్దకు చేరుకోవడం విశేషం. ఈ విషయాన్ని స్వయంగా ప్రధాని ట్విటర్‌లో పంచుకొన్నారు.ఎస్‌సీవో సదస్సు వేదిక వద్ద ప్రొసీడిరగ్స్ ముగిసిన తర్వాత.. అధ్యక్షుడు పుతిన్, నేను కలిసి ఒకే కారులో మా ద్వైపాక్షిక భేటీ- వేదిక వద్దకు చేరుకొన్నాం. ఇద్దరి మధ్య చర్చలు ఎప్పుడూ లోతుగా జరుగుతాయని పేర్కొన్నారు. ఇరు దేశాధినేతల మధ్య నెలకొన్న స్నేహబంధానికి ఈ జర్నీ గుర్తుగా నిలిచింది. షాంఘై సహకార సదస్సుకు పుతిన్ తన వాహన కాన్వాయ్‌ను తీసుకొచ్చారు. దీనిలో ఆయన వాడే ఆరస్ సెనేట్ లిమోసిన్ కూడా ఉంది. దీనికి ప్రత్యేకంగా చైనా డిఎంలోమేటిక్ లైసెన్స్ కేటాయించింది. అమెరికా అధ్యక్షుడు వాడే బీస్ట్‌లా దీనిలో కూడా రష్యా (షశ) అధినేత రక్షణకు చాలా ఫీచర్లను అమర్చారు. ఈ కారు చాలా ఆకర్షణీయంగా రోల్స్ రాయిస్, బెంట్లీ- మోడల్స్‌ను కలిపి తయారుచేసినట్లు అనిపిస్తుంది. అత్యంత విలాసవంతగా ఉన్న ఈ వాహనంలో 4.4లీటర్ వీ8 పెట్రోల్-హైబ్రీడ్ ఇంజిన్ వాడారు. 2018లో పుతిన్ నాలుగోసారి ప్రమాణ స్వీకారం సందర్భంగా ఇది విధుల్లోకి వచ్చింది. ఇది దాదాపు ఏడు టన్నుల బరువు ఉంటుందని సమాచారం. ఇది తూటా, బాంబు దాడులను తట్టుకోగలదు. వీ ఆర్-10 బాలిస్టిక్ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న మెటీరియల్‌తో నిర్మించారు. దీనిలో రసాయన దాడి నుంచి అధ్యక్షుడిని రక్షించేందుకు అన్ని ప్రత్యేక సౌకర్యాలున్నాయి. అదనపు ఆక్సిజన్ అందించేందుకు ఏర్పాట్లు- చేశారు.